క్లుప్తంగా

కేయూ డిగ్రీ ఫీజులు తగ్గించాలి



నర్సంపేట రూరల్ : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ మొదటి, మూడో సంవత్సరం విద్యార్థుల రిజిస్ట్రేషన్ ఫీజులు, సంక్షేమ నిధి యూనివర్సిటీ టోర్నమెంట్ ఫీజు పేర్లతో గతంలో కంటే అధికంగా విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారు. దీన్ని తక్షణమే తగ్గించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా కాకతీయ యూనివర్సిటీ వీసీకి వినతిపత్రాన్ని అందించారు. సిద్ధు, ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రమోద్, విష్ణు, రఘు, రమేష్, రంజిత్ పాల్గొన్నారు.

విరాళం అందజేత

పర్వతగిరి : మండల కేంద్రంలో కంఠమహేశ్వరస్వామి, వనం ఎల్లమ్మ, మైసమ్మ దేవత ఆలయాల నిర్మాణానికి పర్వతగిరి గ్రామానికి చెందిన రంగు కర్ణాకర్‌గౌడ్ భార్య రంగు శ్రీమతి జ్ఞాపకార్థం రూ.10వేలను మంగళవారం గౌడ సంఘం సభ్యులకు విరాళంగా అందజేశారు.

ఊకల్ ఆలయ అభివృద్ధి పనులకు..



గీసుకొండ : మండలంలో ఎంతో ప్రసిద్ధి చెందిన ఊకల్ నాగసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ మండప నిర్మాణానికి కందకట్ల నాగరాజు–మేఘమాల దంపతులు మంగళవారం ఆలయ ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులుకు రూ.లక్ష విరాళం అందజేశారు. అర్చకులు శ్రీహర్ష, కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం



గీసుకొండ : మండలంలోని జాన్‌పాకలో ధరావత్ క్రాంతి అనే వ్యక్తి గుడుంబా విక్రయిస్తుండగా మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. అతడి వద్ద నుంచి రూ.12,075 విలువ గల సుమారు 40 లీటర్ల గుడుంబా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. తదుపరి చర్యలు నిమిత్తం అతడిని గీసుకొండ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. దాడిలో నాగేశ్వర్‌రావు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసు నమోదు

చెన్నారావుపేట : మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట మహేందర్ మంగళవారం తెలిపారు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు జన్ను నరేష్ వద్దకు వైద్యం కోసం ఇదే గ్రామానికి చెందిన ఓ మహిళ వెళ్లింది. వైద్యం కోసం వెళ్తే తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లారీ.. బస్సు ఢీ

● ఐదుగురికి స్వల్పగాయాలు



రాయపర్తి : ముందు వెళ్తున్న లారీకి డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో వెనకాలే వస్తున్న బస్సు వేగంగా ఢీకొనడంతో బస్సు ధ్వంసమై ఐదుగురు ప్రయాణికులకు స్వల్పగాయాలైన సంఘటన మంగళవారం మండలకేంద్రంలో జరిగింది. వరంగల్ నుంచి తొర్రూరుకు ఓ లారీ దాని వెనకాలే బస్సు సైతం వెళ్తుంది. కాగా ముందు వెళ్తున్న లారీకి అడ్డుగా గొర్రెపిల్ల రావడంతో లారీ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేసి గొర్రెపిల్ల పై నుంచి వెళ్లగా, అది అక్కడికక్కడే చనిపోయింది. దీంతో లారీ అతివేగంగా తప్పించుకొని వెళ్లింది. వెనకనుంచి వచ్చిన బస్సు లారీని ఢీకొనగా ధ్వంసమవడంతో పాటు అందులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్పగాయాలయ్యాయి. గాయపడిన ప్రయాణికులను ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేశిని విజయ్‌కుమార్ తెలిపారు. గాయపడిన ప్రయాణికులను బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, ఎంపీపీ అనిమిరెడ్డి పరామర్శించారు.

దాడి సరికాదు

వర్ధన్నపేట : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం సరికాదని, తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఆంగోత్ అరుణ, నాయకులు కొడగాని రాజేష్‌ఖన్నా, శ్రీనివాస్, కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, తుమ్మల యాకయ్య, రాజమణి, మంచాల రామకృష్ణ, కొండేటి సంపత్, జాగిళ్ల వీరస్వామి ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

నెక్కొండ : ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని తహసీల్దార్ రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల నిర్వహణపై గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే పోలింగ్ రోజు తీసుకోవల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. బూత్‌ల వద్ద ఎలాంటి ఫ్లెక్సీలు పెట్టకూడదని, కిటికీలు ఉన్న చోట పోలింగ్ బూత్ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతీ బూత్‌లో సరైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల కాపీలను కార్యదర్శులకు అందించారు. ఈ సమావేశంలో ఎంపీఓ



నెక్కొండ: మాట్లాడుతున్న రాజ్‌కుమార్

పర్వీన్‌కౌసర్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాట్సాప్‌లో దూషిస్తూ మెసేజ్‌లు పెట్టొద్దు

చెన్నారావుపేట : వాట్సాప్ గ్రూపుల్లో దూషిస్తూ మెసేజ్‌లు పెట్టొద్దని సీఐ హథీరామ్ అన్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలను కించపరిచినట్లు, వ్యక్తులను దూషించినట్లుగా మెసేజ్‌లు పెట్టినట్లయితే శాఖపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ప్రతి వాట్సాప్ గ్రూప్‌ల్లో పోలీస్ శాఖ అధికారులను చేర్చాలన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే విధంగా మెసేజ్‌లు ఉంటే వెంటనే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని, ప్రతీ ఒక్కరు స్వేచ్ఛగా ఓటు వేసుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై తోట మహేందర్, సిబ్బంది ఉన్నారు.



చెన్నారావుపేట: మాట్లాడుతున్న సీఐ హథీరామ్

పంటలు ఎండుతున్నాయి

● సాగునీరు అందించాలని ఆందోళన

నల్లబెల్లి : సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని నిరసిస్తూ మండలంలోని శనిగరం శివారులో రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. రంగయ్య చెరువులో నీరు ఉన్నప్పటికీ పంట కాల్వలు మరమ్మతు చేసి ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. అప్పు చేసి పెట్టుబడి పంటలు సాగుచేస్తే.. సాగునీరు అందగా చేతికందిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కడియాల మనోహర్, అజ్మీరా తిరుపతి, గౌరీ జైపాల్ రెడ్డి, గాదే మహేందర్, అనంతరెడ్డి, వక్కల రమేష్, గద్దల సురేష్ తదితరులు ఉన్నారు.



ఆందోళన చేస్తున్న రైతులు

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిక



నర్సంపేట: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన పలువురు, నెక్కొండ మండలం అమీన్‌పేటకు చెందిన యూత్ సభ్యులు, దుగ్గొండి మండలం మల్లంపల్లి నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నల్లబెల్లి మండలం రుద్రగూడెం, ఖానాపురం మండలం కొత్తూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, టేకులతండాకు చెందిన సేవాలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సుదర్శన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దాడి హేయమైన చర్య

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ వి.ప్రకాశ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మళ్లీ ఘర్షణలే

ఖానాపురం : నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మళ్లీ ఘర్షణలు, గొడవలు వస్తాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం రాత్రి నిర్వహించారు. సమావేశంలో యూత్ కో ఆర్డినేటర్ రాణాప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ ప్రకాశ్‌రావు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటనర్సయ్య, వెంకట్‌రెడ్డి, బండి వెంకన్న, గొర్రె రవి, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



చెన్నారావుపేట: పార్టీలో చేరిన వారితో దొంతి



పర్వతగిరి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనిల్‌రావు

● కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నర్సంపేట మండలం మగ్దుంపురం, ఖానాపురం మండలం అశోక్‌నగర్‌కు చెందిన పలువురు నాయకులు దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లోకి చిలువేరు దంపతులు

నర్సంపేట పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, మాజీ సర్పంచ్ చిలువేరు రజనిభారతి దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

చెన్నారావుపేట : కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని జల్లీ గ్రామానికి చెందిన ఎంపీపీ బాదావత్ విజేందర్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చింతకింది శివకృష్ణతో పాటు పలువురు మంగళవారం దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి

పర్వతగిరి : కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల నాయకుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం పర్వతగిరి రజక సంఘం అధ్యక్షుడు, మాజీ వార్డు మెంబర్ సిరికొండ వీరస్వామి, ఉపాధ్యక్షుడు అల్లం మల్లయ్యలు పిన్నింటి అనిల్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

విజయవంతం చేయాలి

పర్వతగిరి : ఈనెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభకు పార్టీలకతీతంగా లక్షలాదిగా మాదిగలు తరలి వచ్చి విజయవంతం చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాసాని గోపాల్ కోరారు. ఈ మేరకు మండలంలోని నారాయణపురంలో జిల్లా ధర్మయ్య అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు.

ఏఐటీయూసీ వార్షికోత్సవం



నర్సంపేట : ఏఐటీయూసీ 104వ వార్షికోత్సవాన్ని అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య సివిల్ సప్లయీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సివిల్ సప్లయీ గోదాం వద్ద ఏఐటీయూసీ జెండాను మునీశ్వర్ ఆవిష్కరించారు. అలాగే ఎల్ఐసీ ఆఫీస్ పక్కన పలు లారీ ట్రాన్స్‌పోర్టు కార్యాలయాల వద్ద వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డే నాగేశ్వర్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన్, నర్సంపేట గౌరవ అధ్యక్షుడు అక్కపెల్లి రమేష్, మండల ఉపాధ్యక్షుడు రాస లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ఖానాపురం : మండలంలోని చిలుకమ్మ తండా, పర్శ తండాతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ల జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు.

గ్యారంటీ కార్డుతో ప్రచారం..

దుగ్గొండి : అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని మండలంలోని నాచినపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు పెండ్యాల రాజు, మాదాసి సాంబయ్య, నాగరబోయిన చిన్న నర్సయ్య, కంచరకుంట్ల నర్సింహారెడ్డి, రెముడాల దామోదర్‌రెడ్డి, మట్ట రమేష్, చిన్న రమేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

రుద్రగూడెంలో..

నల్లబెల్లి : కాంగ్రెస్ పార్టీ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని రుద్రగూడెంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు అజ్మీరా తిరుపతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ మామిండ్ల రాజిరెడ్డి, నాయకులు బైకాని కోటి, గాదె కర్ణాకర్, గాదె మహిపాల్, ఈర్ల అనిల్, బత్తుల సురేష్, పిండి రాజు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

గీసుకొండ : పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి రేవూరి ప్రకాష్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చాడా కొమురారెడ్డి, ఎండీ జావిద్, దొడు ప్రవీణ్, ఇనుముల అభిలాష్, కోట యాకు, సాల్మన్, కోట అశోక్ పాల్గొన్నారు.

‘బీఆర్ఎస్‌ను గద్దె దించాలి’

నర్సంపేట : బహుజనులంతా ఏకమై బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని నర్సంపేట బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బీఎస్పీ కార్యాలయంలో బుర్రి సాగర్ అధ్యక్షతన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఒంటరి రాములు, బస్కే అశోక్, తనువుల శ్రీకాంత్, మంచాల హరీష్, వెండి కుమార్, సారపు ప్రసంగి, ఈరెల్లి నగేష్, చందు నాయక్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అందరి చూపు.. బీఆర్ఎస్ వైపు

వర్ధన్నపేట : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని, ప్రతిపక్షాల మాటలను ఎవరు నమ్మరని వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కొమాండ్ల ఎలేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిలువేరు కుమారస్వామి అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపునకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించాలి

సంగెం : బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రతి ఇంటింటికి వివరించాలని యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కుంటపల్లి, తీగరాజుపల్లి, ఎల్గూర్ స్టేషన్, బీకోజీనాయక్ తండాల్లో బీఆర్ఎస్ పార్టీ యూత్ కమిటీల సమావేశం నిర్వహించారు.

యువత ముఖ్య పాత్ర పోషించాలి

గీసుకొండ : మండలంలోని మచ్చాపూర్, ఆరెపల్లి, మనుగొండ, చంద్రయపల్లి, రాంపురం గ్రామాల్లో మంగళవారం పార్టీ యూత్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్ మాట్లాడారు.

పెద్ది గెలుపునకు ప్రచారం

ఖానాపురం : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్యల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

పెద్దికి దళిత సంఘాల మద్దతు



దుగ్గొండి : మండలంలోని మందపల్లిలో దళిత సంఘాల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల కార్యకర్తలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

సుదర్శన్‌రెడ్డి గెలుపు ఖాయం

దుగ్గొండి మండలంలోని నాచినపల్లి, గుడిమహేశ్వరం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశాలలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు.

ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పట్టణ వర్తక వాణిజ్య వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ వి.ప్రకాశ్‌తో కలిసి మాట్లాడుతూ..కరోనా సమయంలో వాణిజ్య, వ్యాపార వర్గానికి అండగా నిలువడం జరిగిందన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాయిడి రవీందర్‌రెడ్డి, పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పదో వార్డు పరిధిలోని శివనగర్‌లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు యువకులు, మహిళలు పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేసి స్వయంగా పెద్ది సుదర్శన్‌రెడ్డిని కలిసి ప్రచారం నిర్వహించారు. అలాగే పట్టణంలోని 12, 13, 16వ వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేపట్టారు.

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేటలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం జెడ్పీటీసీ బానోత్ పత్తి నాయక్, క్లస్టర్ ఇన్‌చార్జ్ వీరారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ లనుముల కుమారస్వామి, సొసైటీ చైర్మన్ మురహరి రవి, చింతం మహేందర్, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలకు మోసపోవద్దు

నల్లబెల్లి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెబుతున్న నాయకుల మాటలకు ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి, నారాజుపల్లితో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు మంగళవారం నిర్వహించారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

నర్సంపేట : నర్సంపేటలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో దేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాచరిక రాష్ట్రాలను, బ్రిటిష్ ఇండియా విడిపోయిన సమయంలో పటేల్ దేశ ప్రజలను ఏక దాటిపైకి తీసుకువచ్చి సంపూర్ణ భారతదేశానికి ఒక రూపం ఇవ్వడం జరిగిందని తెలిపారు. వల్లభాయ్ పటేల్ చేసిన కృషి, త్యాగాన్ని గౌరవించడానికి జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం అధికారి పెండెం రాజేష్, అధ్యాపకులు అనిల్, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



నర్సంపేట: ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



నల్లబెల్లి: పూలమాల వేస్తున్న తిరుపతి రెడ్డి



ఖానాపురం: నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతిని మంగళవారం పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అన్నారు. కార్యక్రమంలో పెండెం రామానంద్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, పాలాయి శ్రీనివాస్, ఓర్సు తిరుపతి, నూనె పద్మ, లక్ష్మణ్‌నాయక్, రవి, ఇస్లావత్ పద్మభాయి, రమాదేవి, ప్రసన్న, దేశి లక్ష్మి పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నర్సంపేట టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గరిబీ హఠావో నినాదంతో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఇందిరాగాంధీ పాటుపడ్డారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రావుల హరీష్‌రెడ్డి, బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, బండి శివకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండలంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వెంకటప్రసాద్ రావు, మండవ ప్రసాద్‌రావు, ఎడ్ల భిక్షంరెడ్డి, ముస్తఫా, సాగర్‌రావు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి

వర్ధన్నపేట : ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిదురాల కుమారస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మెట సుధీర్, రాంబాబు, గంగాధర్, సిలువేరు శ్రీధర్, గుజ్జ రవీందర్‌రెడ్డి, ఎండీ మంజూర్, అప్సర్, నరుకుడు వెంకటయ్య, ఆరెల్లి ప్రభాకర్, ఎర్ర శ్రీకాంత్, ఎండీ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ: పూలమాల వేస్తున్న రంజిత్‌రెడ్డి, అశోక్

ఇందిరమ్మ పాలనకు కృషి చేయాలి


నల్లబెల్లి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఇందిరమ్మ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, పెంతల కొంరారెడ్డి, మాలోత్ చరణ్ సింగ్, నాయకులు బావుసింగ్, కుసుంభ రఘుపతి, జెట్టి రాంమూర్తి, చిట్యాల ఉపేందర్ రెడ్డి, జిల్లా మునేందర్, బుంపల్లి శ్రీనివాస్, వడ్లూరి రమేష్, కొలిపాక పైడి, అజ్మీరా తిరుపతి, శంకరయ్య మాసంపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి



రాయపర్తి : అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు కోరారు. మంగళవారం మండలంలోని మైలారం శివారు చక్రు తండా, సూర్య తండా తదితర గ్రామాల్లో గోపాల్‌రావుతో పాటు జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల్లో పూస మధు, సర్పంచ్, ఎంపీటీసీలు లేతాకుల సుమతియాదవరెడ్డి, యాదగిరిరెడ్డి, మాదవరెడ్డి, గూడెల్లి వెంకన్న, చందునాయక్, అమ్మిమాంజ్య, వెంకన్న, జాజు నాయక్, రాజు నాయక్, వసుంధర్ తదితరులు పాల్గొన్నారు.

‘కొండేటి’ గెలుపునకు ప్రత్యేక పూజలు



వర్ధన్నపేట : బీజేపీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కొండేటి శ్రీధర్ గెలుపునకు మంగళవారం పట్టణంలోని బాలాంజనేయ స్వామి ఆలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారన్నారు. బీజేపీ తరపున పోటీ చేస్తున్న కొండేటి శ్రీధర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దూరి రాజ్‌కుమార్, పిట్టల రాజు, చీటూరి రాజు, ఐత రవికుమార్, కొండేటి సత్యం, గిరిప్రసాద్, మల్లెపాక అనిల్‌కుమార్, కొండేటి బాబు, బోయినపెల్లి దేవేందర్ రావు, కీర్తి బాబురావు, ఆలకుంట శ్రీను, నిమ్మాని సోమేశ్వర్‌రావు, వడ్లకొండ శ్యాంప్రసాద్, బొంత రవి, అశోక్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.